18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 23 ఫిబ్రవరి 2025 పేజీలు : 10

## కాశీ విశ్వనాథుని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



కాశీ విశ్వనాథుని సన్నిధిలో స్పీకర్ ప్రసాద్ కుమార్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): వారణాసి (ఉత్తరప్రదేశ్)లో ప్రసిద్ధ చెందిన కాశీ విశ్వనాథ దేవాలయాన్ని శనివారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సందర్శించి స్వామి వారికి పూజలు చేశారు.స్పీకర్ ప్రసాద్ కుమార్ కాశీ విశ్వనాథ దేవాలయంతో పాటుగా విశాలాక్షి, కాలభైరవ దేవాయాలను సందర్శించి,దర్శనం చేసుకున్నారు.సన్నిహితులతో కలిసి దేవాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు, దేవాలయ పూజారులు స్వాగతం పలికారు.ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,తదితరులున్నారు.

### తాయి బజార్ కాంట్రాక్ట్ అవకతవకలు...

## ప్రభుత్వ ఆదాయానికి గండి...



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): తాయి బజార్ కాంట్రాక్ట్‌లో అవతకలు ఉండడంతో మున్సిపల్ ఆదాయానికి గండి పడుతుందని మణికొండ మున్సిపల్ అధికారులపై మాజీ కౌన్సిలర్ బిట్లు పద్మారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపల్‌లోని తాయి బ జార్ కాంట్రాక్ట్ టెండర్ విధానమంతా తూతూ మంత్రంగా సాగిందని తెలిపారు. మిగతా 2లో

# త్వరలో తుక్కుగూడలో ఫుట్ వే బ్రిడ్జి ఏర్పాటు

### పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలి : సబితా ఇంద్రారెడ్డి



తుక్కుగూడ మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతూన్న సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి22): పట్టణ ప్రగతిలో పూర్తి కాని పనులను వేంటనే పూర్తి చేయాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మాట్లాడుతూ త్వరలో మున్సిపాలిటీలో ఫుట్‌వే బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని అన్నారు. మున్సిపాలిటీలో స్మశాన వాటికలను నిర్మించాడానికి భూమిసేకరించడం జరుగుతుందని తెలిపారు.కూరగాయాల మార్కెట్ కోసం ఇంటిగ్రేటెండ్ మార్కెట్‌ను మున్సిపల్ నిధులతో పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని అన్నారు.ట్రాఫిక్‌ను నియంత్రిచడం కోసం తగిన చర్యలు చేపడుతున్నామని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఆరాతీశారు జరుగుతున్న పనులన్నీ కూడా సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా రాబోయేది వేసవికాలం అని మున్సిపాలిటీలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వాణి రెడ్డి, మేనేజర్ పర్వతాలు, ఆర్ఐ మల్లేష్ , మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక సేవా రంగాల్లో

# మహిళ సంఘాల పాత్ర కీలకం



### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22):సామాజిక సేవా రంగాల్లో మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికై సి ఆర్ పిల వ్యూహంపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సమిక్ష సమావేశం జరిగింది.

వికారాబాద్ జిల్లాలోని దోమ, వికారాబాద్, దారుర్, మర్పల్లి, మోమినిపేట్ మండలాల్లో పలు జిల్లాలకు సంబంధించిన సి ఆర్ పి లు రెండు వారాలపాటు వివిధ గ్రామాల్లో సం దర్శించి స్వయం సహాయక సంఘాల బలోపే తానికై శిక్షణలు నిర్వహించారు. మిగతా 2లో

### కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటుకు

# స్థల పరిశీలన



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : మండల పరిదిలని ఖానాపూర్ గ్రామ పంచాయతీ శివారు కర్‌ఖాస్ తాండా సమీపంలో 33/12 కెవి నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానక రెవేన్యు అధికారులతో కలిసి స్థలం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ 33/12కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వలన మండల రైతులకు, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా నిరంతరాయంగా 24గంటలు విధ్యుత్ సరఫరా అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, మాజీ ఎంపీపీ రఘురాములు, మైనార్టీ మండల అధ్యక్షులు ఆరిఫ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజేందర్ నాయక్, జూలపల్లి శ్రీనివాస్, లింగం, కుమార్, నాని తదితరులు పాల్గొన్నారు.

# కలకొండలో ఘనంగా చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవం

★కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించిన టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ సర్పంచ్‌లు, నాయకులు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): మాడ్గుల మండలం కలకొండ గ్రామంలో స్థానిక నాయకులు చింతపల్లి వెంకటయ్యగౌడ్, ఉమాదేవి దంపతుల ఆర్థిక సహకారంతో నిర్మాణమైన చెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాస్‌రెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, కలకొండ మాజీ ఎంపిటిసి నాయిని యాదయ్య, స్థానిక నాయకులు , భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అదే విధంగా బిజెపి మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్, బిజెపి నాయకులతో కలిసి జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు, బిజెపి రాష్ట్ర నేత తల్లోజు ఆచారి చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణదాత, ఉత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో ముఖ్య అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవం , హోమం కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. టిపిసిసి కార్యదర్శి, తల్లోజు ఆచారిల వెంట కాంగ్రెస్, బిజెపి నాయకులు , వివిధ గ్రామాల భక్తులు, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# భక్తిభావాలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుంది

## – డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): భక్తిభావాలు, దైవచింతనలతోనే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని డిసిసి అధికార ప్రతినిధి, కడ్తాల్ మాజీ ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. కడ్తాల్ శివాలయంలో శనివారం శివమాలధారణ ఇరుముడుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధికార ప్రతినిధి ముఖ్య అతిధిగా హాజరై మాలధారణ భక్తులు, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివమాలధారణ పవిత్రమైనదని, నిష్టనియమాలతో మాలధారణ చేపట్టిన భక్తులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చేగూరి వెంకటేష్, మాలె మల్లేష్‌గౌడ్,సత్యంయాదవ్, పిప్పల్ల యాదయ్య, శివమాలధారణ భక్తులు జల్కమ్ శేఖర్, ఎన్. మల్లేష్, నరేందర్‌చారి, రాము, లక్ష్మణ్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంపీ 18వ వార్డులో అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

## మాజీ కార్పొరేటర్ ప్రతినిధి సురేష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌పరిధిలోని 18 వ వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ ప్రతినిధి కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్‌అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డు ఓంనగర్ కాలనీ నుంచి సాయి ద్వారకామాయి కాలనీ మీదుగా ధాత్రి కాలనీ వరకు సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తేవాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతామని వివరించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాటిందని మాజీ ఎమ్మెల్యే ,మహేశ్వరంనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో ఎల్ఓసి అందచేశారు. మహేశ్వరం మండల ం అమీర్ పేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోల్కొండ రాములు అనారోగ్య కారణాలతో నిమ్స్ ఆసుపత్రి లో చేరగా వైద్య ఖర్చుల కొరకు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్ ద్వారా మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్‌ని సంప్రదించగా వెంటనే స్పందించి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుచే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 150,000 రూపాయల ఎల్ఓసీ భాదితుని కుటుంబ సభ్యునికి అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి పార్టీలకతీతంగా కేఎల్ఆర్ సేవకుడే నాయకుడు అనే నినాదం తో అదుకుంటున్నాడని ప్రజలు మేచ్చుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గోల్లూరి,కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం,శివ, మండల కాంగ్రెస్ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా రంగాల్లో మహిళ సంఘాల పాత్ర కీలకం



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సమా వేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... నిరుపేదల నిర్మూలనే సెర్ప్ యొక్క ప్రధాన ఉద్దేశమని, స్వయం సహాయక సంఘాలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకుంటూనే సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. సమాజంలో బాల్యవిహాలు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని తెలిపారు. మహిళా సంఘాలు పొదుపు చేయడమే కాకుండా, బ్యాంకుల నుండి పొందిన రుణాలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మహిళా సంఘాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రామాల్లో సంఘాలను నెలకొల్పడమే కాకుండా సమావేశాలు నిర్వహించి మూత పడిన సంఘాలు పునరుద్ధరించే విధంగా అధికారులు, సంఘాల నాయకులు కృషి చేయాలని ఆయన తెలిపారు. మహిళలు ఆత్మబలాన్ని పెంపొందించుకొని అవసరమైన రంగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకుంటూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఆసక్తి ఉన్న మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించుకొని పొదుపు, నిధి, బ్యాంకు లింకేజీ రుణాలు, బ్యాంకులకు చెల్లించిన అప్పుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటూ పుస్తక నిర్వహణను చేపట్టాలని ఆయన సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాలు సకాలంలో రుణాల చెల్లింపులు వైఫల్యం చెందకుండా నాకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకొని స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు సమావేశాలు నిర్వహించుకుని కార్యచరణతో ముందుకు వెళ్లేలా పనిచేయాలని ఆయన తెలిపారు.ఈ సమీక్షా సమావేశం సందర్భంగా వివిధ జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించి గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతానికి సంబంధించి సూచించిన విషయాలను కలెక్టర్ కు తమ నివేదికల ద్వారా సిఆర్ పి లు వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, అదనపు డిఆర్డిఓ సరోజ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు అలవేలు, డిపిఎం వీరయ్య, గ్రామ మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తాయి బజార్ కాంట్రాక్ట్ అవకతవకలు...

# ప్రభుత్వ ఆదాయానికి గండి...




**మొదటిపేజీ తరువాయి...** దస్తావేజు అగ్రిమెంట్ రోజు నుండి పనులు అమలు చేయడం పరిపాటి కాని మున్సిపల్‌లోని అధికారులు కాని, కౌన్సిల్ మెంబర్లు కాని చట్టంపై గౌరవం లేదని ఇష్టాను సారంగా 18.6.24రోజు తై బజార్ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి తరువాతే 20.6.24న సమావేశంలో తీర్మానం చేశారని అన్నారు. దినిని బట్టి ఎవరికి టెండరు ఇవ్వాలని ముందుగా నిర్ణయించినట్టు తేట తెల్లమయించని అన్నారు. టెండరును పిలిచి పూర్తి విరుద్ధంగా 17.7.24 రోజున కొన్న ప్రభుత్వ దస్తావేజుపై అగ్రిమెంట్ చేస్తూ వారికి 1.4.24 నుండి తై బజార్ వసూలుకు అనుమతి ఇవ్వడం జరిగిందని అన్నారు. మణికొండ మున్సిపల్ సంఘం ప్రభుత్వ సంస్థ అని తెలిసికూడా పెద్ద మొత్తంలో నగదు స్వీకరించడంలో చట్టారీత్యా నేరం అయినను అగ్రిమెంట్‌లో ఎనమిది లక్షల మేర డిడి లు ఇచ్చినట్లు 23.5లక్షలు నగదు రూపంలో ఇచ్చినట్లు రాసుకొవడం జరిగిందన్నారు. దినిని బట్టి నగదు రూపంలో అసలు ఎంతో సదరు తాయి బజార్ అగ్రిమెంట్ లో హోల్డర్ మరియు అధికారులకే తెలియాలి. రోజు వారి వసూళ్లలో భాగంగా మణికొండ మున్సిల్‌లో ప్రభుత్వ స్థలాల్లో మరియు పుట్‌పాత్‌మీద ఉన్న చిన్న చిన్న షాపులో వారికి కొంతమందికి రసిదు ఇస్తూ మరి కొంత మందికి రసిదు ఇవ్వకుండా దిన చర్య సాగిస్తున్నారు. అంతే కాకుండా ప్రతి విధికి వారంకు ఒక రోజు జరిగే సంతలో కూరగాయలు అమ్ముకునే రైతుల వద్ద నుండి కూడా కనీసం రసీదు ఇవ్వకుండా తై బజార్ కాంట్రాక్టర్ వసూలు చేస్తున్న విషయం తెలిసినను అధికారులకు నిమ్మకు నిరేత్తినట్లు గమ్మున ఉండడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. అగ్రిమెంట్‌లో రుసుము ఎవరేవరి దగ్గర వసూలు చేయాలి అనే వివరం లేకపోవడంపై పలు అనుమానాలు తావిస్తుంది. ఎవ రి దగ్గర రుసుము వసూలు చేస్తున్నారో రసీదులు సరిగా లేనందువలన రికార్డులోకి రావ ట్లేదు దిని వల్ల మున్సిపల్ ఆదాయానికి గండి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలోనైనా తై బజార్ కాంట్రాక్ట్ వ్యవహారంతో పాటు ఇతర కాంట్రాక్టులపై మొత్తంగా విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ వారు సరైన ఎంక్వైరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# ఉప్పల్‌లో విషాదం

**● ఉపాధ్యాయుడి మందలింపుతో**
**8వ తరగతి విద్యార్థి ఆత్మహత్య**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉప్పల్‌లో శనివారం ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సాగర్ గ్రామర్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సంగారెడ్డి (14) స్కూల్ భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉపాధ్యాయుడి కఠినమైన మందలింపుతో బాలుడు తీవ్ర మనస్తాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**గురువుని ఆగ్రహం- విద్యార్థి ప్రాణాలపై ప్రభావం**

బోడుప్పల్ ద్వారకా నగర్‌కు చెందిన ధర్మారెడ్డి, సంగీత దంపతుల కుమారుడు సంగారెడ్డి, న్యూ భారత్ నగర్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్నాడు. స్కూల్‌కి సంబంధించిన ఓ కారణంగా పీటీ ఉపాధ్యాయుడు ఆంజనేయులు విద్యార్థిని తీవ్రంగా మందలించి, కొట్టినట్లు తెలిసింది. దీంతో బాలుడు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. శనివారం ఉదయం, క్లాస్ టీచర్‌కి వాష్ రూమ్‌కి వెళ్లి వస్తా అని చెప్పిన సంగారెడ్డి, నేరుగా స్కూల్ నాలుగు అంతస్తుల భవనం పైకి వెళ్లి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

**చికిత్స అందించేందుకు ప్రయత్నం- ఫలితం శూన్యం**

ఘటన జరిగిన వెంటనే స్కూల్ యాజమాన్యం విద్యార్థిని దగ్గరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

**తల్లిదండ్రుల ఆవేదన - తోటి విద్యార్థుల ఆందోళన**

సంగారెడ్డి మృతిచెందిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు, తోటి విద్యార్థులు స్కూల్ వద్ద తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడి నిష్కళంకమైన ప్రేమతో విద్యార్థులను తీర్చిదిద్దాలి, కాని ఇలాంటి కఠినమైన శిక్షలు ఎందుకు? అని బాధిత తండ్రి ధర్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ఇంటికి పంపించింది.


పాఠశాల ముందు నిరసన తెలుపుతున్న ఏబీవీపి నాయకులు

**పోలీసుల విచారణ - స్కూల్ తాత్కాలిక సీజ్**

సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలను స్పష్టంగా తెలుసుకునేందుకు విద్యార్థుల నుంచి, ఉపాధ్యాయుల నుంచి సమాచారాన్ని సేకరించారు. ఘటనపై మండల విద్యాధికారి ద్వారా విచారణ చేపట్టాలని జిల్లా విద్యా అధికారి ఐ. విజయ కుమారి ఆదేశించారు. దీంతో సాగర్ గ్రామర్ ఉన్నత పాఠశాలను తాత్కాలికంగా సీజ్ చేశారు.

**బాలల మనోవిజ్ఞానంపై పాఠశాలలు దృష్టి పెట్టాలన్న విజ్ఞప్తి**

ఈ ఘటనపై విద్యావేత్తలు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల మనస్థితిని అర్థం చేసుకోకుండా శారీరక, మానసిక ఒత్తిడికి గురిచేయడం తప్పు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలలు, ఉపాధ్యాయులు సముచిత జాగ్రత్తలు తీసుకోవాలి అని బాలల హక్కుల పరిరక్షణ సంఘం సభ్యులు పేర్కొన్నారు.

**పూర్తి దర్యాప్తు - న్యాయం కోసం పోరాటం**

ఈ ఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సంబంధిత ఉపాధ్యాయుడు ఆంజనేయులును విచారణకు పిలిపించారు. అలాగే, ఆత్మహత్యకు దారితీసిన కారణాలు గుర్చి మరింత లోతుగా పరిశీలన కొనసాగుతోంది. ఈ ఘటన విద్యా వ్యవస్థలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా మారాలన్న పిలుపునిస్తోంది. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రేమతో ప్రేరేపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# మల్కాపూర్ కబడీ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన శివాజీ టీమ్

**● రెండవ బహుమతి గెలుచుకున్న జీవంగీ టీమ్**



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22):

మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన కబడి టోర్నమెంట్లో మొదటి బహుమతి శివాజీ టీమ్ (మోడల్ స్కూల్ జిన్గుర్తి) దక్కించుకున్నారు. రెండవ బహుమతి జీవంగి టీమ్ నిలిచింది. గెలుపొందిన టీమ్ సభ్యులకు మొదటి బహుమతి రూ. 5000, కప్( బహుమతిగా), రెండవ బహుమతి రూ. 2000, కప్ (బహుమతిగా) స్థానిక నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల బీ. ఆర్. ఎస్ పార్టీ బి. సీ సెల్ అధ్యక్షుడు ఆర్.సీ గౌడ్, ఘని కార్మిక సంగా అధ్యక్షులు పండరి, డైరెక్టర్లు బోయిని నర్సింహులు, వోడ్ల మల్లేశం, జక్లపల్లి శ్రీశైలం, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# జీనోమ్ వాలీ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్

**● మద్యం సేవనపై కఠిన చర్యలు : సీఐ వెంకట్ రెడ్డి**




శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): జీనోమ్ వాలీ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి సీఐ వెంకట్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఓపెన్ వెంచర్లు, ఫార్మ్ హౌసులు, ధాబాలలో మద్యం సేవనంపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓపెన్ వెంచర్‌లో మద్యం సేవిస్తున్న 14 మందిని పట్టుకుని కేసులు నమోదు చేశారు. అదనంగా, సిద్ధిపేట హైవేపై గల రంగీల ధాబ, రాయల్ ధాబ, క్లాసిక్ ధాబల్లో అనుమతులు లేకుండా మద్యం సరఫరా జరుగుతున్నట్లు గుర్తించి, ఆయా ధాబాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసమస్యలను దృష్టిలో ఉంచుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాం. పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, పోలీసులు స్పష్టం చేశారు.

# మిషన్ భగీరథ పైపులైనుకు మరమ్మత్తు...

**● సూర్య కథానానికి స్పందించిన అధికారులు,నాయకులు**

మర్పల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22):మర్పల్లి మండల కేంద్రంలోని భీరప్ప కాలనీలో మిషన్‌భగీరథ పైపులైను పగిలి త్రాగు నీరు రొడ్డుపైఏరులై పారుతందనీ సూర్య దినపత్రికలో శనివారం ప్రచురితమైన వార్తకు అధికారులు,నాయకులు స్పందించారు.వెంటనే పైపులైనుకు మరమ్మత్తు పనులు చేయించారు.మండల అధికారి రాజమల్లయ్య,కార్యద ర్శి లక్ష్మీకాంత్, సీయియర్ నాయకులుజి.రాములుయాదవ్‌లు ప్రత్యేక చొరవతో పైపులైను మరమ్మత్తులు చేశారు.వేసివి రాకముందే మండలంలోని ఏ గ్రామంలో కూడా మంచి నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.ఏ గ్రామంలో నైనా ఏలాంటి నీటి కటకట ఉన్నట్లు అయితే తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే సహాయక చర్యలు చేపడుతామనీ వారు తెలిపారు.మంచినీరే జీవనాదారమనీ మంచినీటిని తాగడం వలలనే


పైపులైను మరమ్మత్తులు చేసిన దృశ్యం.

ఆరోగ్యంగా ఉంటామనీ వారు సూచించారు.

సూర్య ఎఫెక్ట్

# పిల్లలు ఆరోగ్యకరమైన ఆహరాన్ని స్వీకరించాలి

**● సెయింట్ పాల్స్ హైస్కూల్ డైరక్టర్ డా.కిషోర్‌కుమార్**

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 22):

పిల్లలు జంక్‌ఫుడ్‌కు అలవాటు పడకుండా ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించాలని సెయింట్ పాల్స్ హైస్కూల్ డైరక్టర్ డా.కిషోర్‌కుమార్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి అవుశాపూర్ గ్రామంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో కామన్ బ్రేక్‌ఫాస్ట్ ఇడ్లీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ జంక్‌ఫుడ్స్‌తో వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉన్నందున పిల్లలు వాటిని మానుకోని, పోషకాహారాలను తీసుకోవాలని సూచించారు. దీనిపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్‌లు విజయ్‌కుమార్, లక్ష్మినారాయణ, వరప్రసాద్, శ్రవణ్‌కుమార్, ప్రిన్సిపాల్ సుశీలసింగ్, టీచర్లు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**- బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి**



కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి,22): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఇంకా మిగిలిపోయిన కుటుంబాలకు మరో అవకాశం కల్పించినందున, ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి రంగు విజ్ఞప్తి చేశారు. శనివారం నాగారం మున్సిపాలిటీలో ఎన్యూమరేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, "దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టింది. అయితే, కొన్ని కుటుంబాలు ఇంకా నమోదు కాలేదు. వీరికి అవగాహన కల్పించేందుకు బీసీ కమిషన్ అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలతో కలిసి ప్రచారం నిర్వహిస్తోంది" అని వివరించారు. సమావేశం అనంతరం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ కాలనీలో సర్వే వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబాన్ని స్వయంగా కలిసి, వారి అనుమానాలను నివృత్తి చేసి, సర్వే వివరాలు నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, మేడ్చల్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు సురేష్, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.






కీసరగుట్ట ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబెర్‌గా ఎన్నికైన రెడ్డి బోయిన ప్రవీణ్ కుమార్ కి కీసరగుట్ట ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు రాగుల రమేష్, బి.ఆర్.ఎస్ నాయకులు పండుగ రాజలింగం, ఆనబోయిన కృష్ణ,రాగుల సత్య కుమార్‌లు శనివారం శుభాకాంక్షలు తెలియజేశారు.....

కీసర,మేజర్ న్యూస్:

# కందుకూరులో కేంద్ర బృందం పర్యటన

## గ్రామాలలో జరిగిన అభివృద్ధి పథకాల అమలు, పనితీరు పరిశీలన



కందకూరు, మేజర్‌న్యూస్ ( పిబ్రవరి 22): కందుకూరు మండలంలో న్యూ డిల్లీ నుంచి వచ్చిన కామన్ రివ్యూ మిషన్ బృందం పర్యటించారు. శనివారం డాక్టర్ ఎన్‌సీ పాల్ ( (మాజీ ఈఎన్‌సీ పిడబ్ల్యుడి ఓడిస్సా ప్రభుత్వం), డాక్టర్ జావిద్ ఇక్బాల్‌ఖాన్ అసిస్టెంట్ ప్రొసెసర్ ఎకనామిక్స్( యునివర్సిటి ఆఫ్ కాశ్మీర్),డాక్టర్. వికాష్ కుమార్ అసిస్టెంట్ ప్రొపెసర్ రీసర్చ్ (రూరల్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ చండీగడ్), డాక్టర్ అవిజిత్ దాస్ (ప్రొపెసర్ ఐఏఎం కొల్‌కత్తా) సీఆర్‌ఎం బృందం మండలంలోని తిమ్మాపూర్, రాచులూరు, లేమూర్ గ్రామాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ప్రభుత్వ పథకాల అమలు, పనితీరును అడిగి తెలుసుకున్నారు.తిమ్మాపూర్‌లో రైతుపొలంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా చేపట్టిన ఫారం ఫాండ్ సందర్శించిన అనంతరం అక్కడ కూలీలతో నేరుగా మాట్లాడి వారికున్న సమస్యలను అడిగితెలుసున్నారు. రోజువారి కూలీలు పెంచాలని, 100 రోజులు కాకుండా ఎక్కువ రోజులు పెంచాలనీ, గడ్డపారలకు చార్జీలు పెంచి, పని పరిమాణం తగ్గించాలని కూలీలు కేంద్ర బృందాన్ని కోరారు.

★రాచులూరు గ్రామ పంచాయతీలో పండ్లతోటల పెంపకం, క్యాటిల్ షెడ్‌ను సందర్శించి లబ్దిదారులతో మాట్లాడారు. పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించి పెన్షన్లు బట్వాడ ఏ విధంగా చేస్తున్నారని బీపీఎంతో వివరాలు తెలుసుకుని,పెన్షదారులతో మట్లాడారు.గతంలో లబ్దిపొందినటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో మాట్లాడి వారి ఇళ్లను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న విద్యను అడిగితెలుసుకున్నారు. లేమూర్‌లో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నిధులతో నిర్మించినటువంటి రోడ్డును పరిశీలించారు.వారి వెంట డిఆర్‌డివో శ్రీలత, డీపీవో సురేష్ మోహన్,హౌసింగ్ ఎస్‌ఈ భాస్కర్,పీడీ చాంప్లా, పంచాయతీ రాజ్ డీఈ అనిల్, ఎంపీడీవో సరిత,ఎంపీవో గీత, ఏఈ సతీష్, ఎంపీవో రవిందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి,ఈసీ సుగుణ,టీఏలు, సీఆర్‌డీప సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి : ఎస్సై శిరీష

## -ఏబీవీపీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం






చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22): విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని ఎస్సై శిరీష అన్నారు. స్వామి వివేకానంద, నేతాజీల జయంతి సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవ బహుమతుల కార్యక్రమం శనివారం కేజీఆర్ గార్డెన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై శిరీష విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. మనుషుల చేతి రేఖలు కూడా వంకరగా ఉంటాయని వాటిని సక్రమంగా మలుచుకుంటే జీవితంలో ప్రతి లక్ష్యం చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని పెట్టుకుని కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు చేడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం నాశనమవుతుందన్నారు. పరీక్షల సమయం కావడంతో ప్రతి విద్యార్థి పుస్తకాన్నే మైదానంగా భావించి చదవాలని సూచించారు. కష్టంతో కాకుండా ఇష్టంతో విజయాన్ని పొందుతారన్నారు. అనంతరం విద్యార్థులు నృత్య ప్రదర్శనతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈబీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, రాష్ట్ర సెక్రటరీ రాంబాబు, శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్యాణ్, సూర్య ప్రకాశ్, జిల్లా కన్వీనర్ చందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్, నగర అధ్యక్షులు శ్రీశైలం, గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నితీష్‌రెడ్డి, విజయ్, కిషోర్, ప్రేమ్, అరవింద్, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు కరుణాకర్‌రెడ్డి, కుంచం శ్రీనివాస్, రాఘవేందర్, చందు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ఆమనగ ల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): మార్చి 8న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమనుగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి స్వరూప కాటం తెలిపారు. శనివారం కోర్టు ఆవరణ లో నిర్వహించిన పోలీస్ కో ఆర్డినేషన్ సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ... కక్షిదారులు రాజీ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని, రాజీ మార్గమే రాజమార్గమని ఆమె పేర్కొన్నారు. బాధితులు లోక్ అదాలత్‌లో పాల్గొని సమస్యలను రాజీ మార్గంలో పరిష్కరించుకొని పోలీస్ కేసుల నుండి విముక్తి పొందాలని సూచించారు. సమావేశంలో ఏసీపీ కార్తిక్, సిఐలు ప్రమోద్‌కుమార్,శివప్రసాద్, వేణుగోపాల్, ఎక్సైజ్ సిఐ బద్యా చౌహన్,ఎస్సైలు వెంకటేష్, శ్రీకాంత్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి భోజన పాత్రల వితరణ



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 22): మీర్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పాషా కాలనీలో అంగన్వాడీ కేంద్రానికి మాజీ కార్పోరేటర్ ఏనుగుల అనిల్‌కుమార్ భోజన పాత్రలు అందించారు. శనివారం అంగన్వాడి టీచర్ రూపకు అందింస్తూ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టి తీసువస్తే సహకారం చేయడానికి సిద్దంగా ఉన్నానని తెలిపారు. తన సొంత డబ్బులతో పాత్రలు అందించిన అనిల్ యాదవ్‌ను అంగన్వాడీ పాఠశాల బృందం శాలువాతో సన్మానించి కృజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీడైరెక్టర్ మేకల యాదగిఇ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, శశికళ, ఆయాలు మంజుల, పార్వతి, స్తానిక మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ష రవాణా శాఖ మంత్రిని కలిసిన పామేన భీమ్ భరత్



షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 22 ) : తెలంగాణ రాష్ట్ర మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా శాఖ బిసి సంక్షేమ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ను తన స్వగృహంలోమర్యాద పూర్వకంగా కలిసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ మరియు కోమరబండ శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి వారి నూతన కమిటీ చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ పి సి సి కార్యదర్శి రామ్ రెడ్డి ,షాబాద్ మండల మాజీ సర్పంచ్ రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య , పామేనా నర్సింలు, ఆలయ చైర్మన్ వెంకటయ్య , వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, దామార్ల పల్లి మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , కొమర బండ గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

**23 జిల్లాలోని 175 సైన్స్ ఎగ్జిబిషన్‌లో నాదర్‌గుల్ విద్యార్థులకు ప్రథమ బహుమతి**



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 22): నాదర్‌గుల్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిన్‌లో విద్యార్థులు ప్రతిభ చాటారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో నిర్వహిస్తున్న 23 ప్రభుత్వ పాఠశాలలో మధ్య జరిగిన పోటీలలో 175 సైన్స్ ఎగ్జిబిషన్‌లో నాదర్‌గుల్ విద్యార్థులు కోడేటి సహస్ర, కే.ప్రభాస్‌లు ప్రమాదాలను అరికట్టేందుకు యూటర్న్, రోడ్డు సేఫ్టి ప్రాజెక్ట్‌లో ప్రతిభ చూపారు. డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు జడ్జీలుగా వ్యహరించిన మొదటి బహుమతి బహుకరించారు. కార్యకమంలో యూత్ ఫర్ స్వచ్చంద సేవా సంస్థ, ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, సైన్ టీచర్ శ్రీనివాస్,సత్యనారాయణ, బీరప్ప, శ్రీదేవి, గీతాంజలి, అమృత, గీత, శ్యామల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులతో కమిషనర్ శరత్ చంద్ర సమీక్ష



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు కార్పోరేషన్ పరిధిలో నిర్వర్తించాల్సిన విషయాలపై కార్పోరేషన్ శరత్ చంద్ర చర్చించారు. ఈ మేరకు శనివారం కార్పోరేషన్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కమిషనర్ శరత్‌చంద్ర సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రధానంగా పారిశుద్ధ్య పనుల నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఎల్‌ఆర్‌ఎస్ సర్వే, అడ్వర్టైజ్‌మెంట్ పన్నుల వసూలు, స్వచ్ఛ సర్వేక్ష న్ 2025లో భాగంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్లు, ఆన్ అసెస్డ్, అండర్ అసెస్డ్, నూతన సంఘాల ఏర్పాటు, ఇందిరా మహిళా శక్తి స్కీమ్, వివిధ టార్గెట్లపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎవరెవరికి ఏ విధులు కేటాయించారో ఆ విధులపై దృష్టి సారించాలన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని పనులను నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మేనేజర్ ఈ.మంజులత, ఆర్‌ఓ కే.శివ కుమార్, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యమా.. నీ జాడెక్కడా...?

- గ్రామాల్లో రోడ్లపై పారుతున్న మురుగు నీరు
- పిచ్చి మొక్కలతో నిండిన గ్రామాలు
- మండలంలోని గ్రామాల్లో అస్తవ్యస్థంగా తయారైన పారిశుద్ధ్య వ్యవస్థ
- పట్టించుకోని అధికారులు



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 22):** తాండూర్ మండలంలోని గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో గ్రామంలో వాడ వాడ ఎక్కడికక్కడ చెత్త నిలిచి పోయింది.వార్డులోని రోడ్లు బురద మాయమయ్యాయి. దీంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో డ్రైనేజీ వ్యవస్థ గాడి తప్పడం తో ప్రజలు అనారోగ్యంతో సతమతమై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడుతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

డ్రైనేజీలోని నీరు పారుదల కాక ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తాండూర్ మండలంలోని గ్రామాలలో డ్రెయినేజీలను శుభ్రం చేయకపోవడంతో మురికి నీరు ఎక్కడికక్కడే ఆగిపోయింది.దీంతో సమీపంలో ఉన్న ప్రజలు దుర్వాసన భరించలేక ముక్కు మూసుకొని జీవిస్తున్నారు. అంతే కాకుండా రోడ్డుకు ఇరువైపులా చెత్తా చెదారం నిల్వ ఉండటంతో దోమల సంఖ్య విపరీతంగా పెరగడం తో మండల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని గ్రామలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది.పారిశుధ్య లోపంతో ప్రజలు నానా తంటాలు పడుతున్నారు.కొన్ని గ్రామాలలో కొన్ని చోట్ల రోడ్లపైకి మురికి నీరు వస్తున్న,అధికారులు పట్టించుకోకపోవడం వారి పనితీరు కు నిదర్శనంగా చెప్పవచ్చు.ఈ మురికి నీటి దుర్వాసన,దోమల వ్యాప్తి వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్న ..అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లిన జాడే లేదని మండల వాసులు వాసులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కనీసం నెలకు ఒక్కసారైనా మురికి నీటి కాలువలను శుభ్రం చేయాల్సి ఉండగా అవేమి పట్టనట్టుగా ప్రత్యేక అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మొద్దు నిద్రను వీడి డ్రెయినేజీలోని చెత్తా చెదారాన్ని తొలగించాలని మండల వాసులు కోరుతున్నారు.



**పారిశుద్ధ్య లోపమే కారణమా....?**

గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి.గ్రామ పంచాయతీల్లో నిధుల కొరతతో పారిశుధ్య పనులు సైతం అంతంత మాత్రంగానే సాగుతున్నాయి.రోడ్లకు ఇరువైపులా చెత్తా చెదారం, వర్షాలతో రోడ్లు అధ్వానం గా మారాయి.మురికి నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి.దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు తెలుస్తోంది.ఇంత జరుగుతున్నా అధికారులు ఏ మాత్రం స్పందించడం లేదు.తాండూర్ మండలంలోని చెంగోల్ గ్రామాల్లో పరిస్థితి ఇంకా దారుణంగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు.



**దోమల నివారణకు చర్యలు శూన్యం....?**

దోమల నివారణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మురుగు కాలువలను .బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు.గ్రామ పంచాయతీల్లో పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. కొందరు ప్రత్యేక అధికారులు వారంలో ఒకసారే గ్రామ పంచాయతీ లను విజిట్ చేస్తుండటంతో పర్యవేక్షణ కరువైంది.వ్యాధుల సీజన్ కావడంతో ప్రతి గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాల్సి ఉంది.కానీ, చాలా పంచాయతీల్లో ఈ ఫాగింగ్ పని చేయడం లేదు.దీంతో దోమల బెడద ఎక్కువగా ఉంది.అదే సమయంలో డెంగ్యూ, చికెన్ గున్యా,వైరల్ ఫీవర్ కేసులు కూడా అధికమయ్యాయి.

**జ్వరాల పంజా....!**

మండల వ్యాప్తంగా జ్వరాలతో ప్రజలు విలవిల్లాడుతున్నారు.పదుల సంఖ్యలో జ్వరాల బారిన పడి అవస్థ పడుతున్నారు. జ్వరంతో పాటు ఒళ్ళు నొప్పులు,కీళ్ల నొప్పులు,దగ్గు,జలుబు, సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయి.ఈ జ్వరాలతో పనులు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వారం రోజుల పాటు మంచనికే పరిమితం అవుతున్నారు.

**సంబంధిత అధికారులు స్పందించాలి : గ్రామస్తులు ఆవేదన**

డ్రైనేజీలు చెత్తచెదరంతో నిడిపోవటంతో,నీరు పరుధాలకాక,ఎక్కడా నీరు అక్కడే నిలిచిపోయి దోమల వ్యాప్తి విపరీతంగా పెరిగింది.దీంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ లను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి నీరు నిల్వ లేకుండా చూడాలి.మండల ప్రజలు జ్వరాలతో సతమతమవుతున్నరు . గ్రామాల్లో పారిశుధ్యం లోపించి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దోమల నివారణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల మండల ప్రజలు జ్వరాలతో సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య జటిలం కాకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# మెరుగైన విద్యను అందించడమే లక్ష్యం...

- అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి



ఎన్నారం పాఠశాలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి.

కోటపల్లి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22):కోటపల్లి మండల పరిధిలోని ఎన్నారం పాఠశాలను శనివారం అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ టెక్నాలజీని తీసుకురాబోతుందని అందులో భాగంగానే కోటపల్లి మండలంలోని ఎన్నారం పాఠశాలను మొదటి దశలో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఎంపికైన ఎన్నారం పాఠశాలను సందర్శించి ఐదు కంప్యూటర్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించేందుకు ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్ కింద విద్యార్థులకు బుక్ రీడింగ్ చేయించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ తో పాటు కోటపల్లి లోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఆమె వెంట మండల విద్యాధికారి చంద్రప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్, సిఆర్పి నరసింహులు, లావణ్య, మహేశ్వరి, ఎంపీ ఓ, గ్రామ కార్యదర్శి లు ఉన్నారు.

## ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కలిగి ఉండాలి...

- పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి



ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ మైపాల్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22):కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల శివారులో కొలువైన శ్రీ పాంబండ దేవాలయం దగ్గర శనివారం జీవ మిత్ర ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నీషేదంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి మాట్లాడారు. పాంబండ దేవాలయం దగ్గర ప్లాస్టిక్ ను నీషేధిస్తామని తెలిపారు. శివ రాత్రి సందర్భంగా త్వరలో జరగబోయే జాతర ఉత్సవాల్లో పూర్తిగా ప్లాస్టిక్ కవర్లను నీషేధిస్తామని తెలిపారు. బయోడిగ్రీ ఆర్గనికు కవర్ లు వడేవిధంగా చర్యలు తీసుతుంటాని తెలిపారు. జీవమిత్ర ఆర్గనైజేషన్ వారు ప్లాస్టిక్ నిషేధంపై చేపడితున్న కార్యమలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓలు బాలనర్సయ్య, నరేందర్, అర్చకులు పాండు శర్మ, జీవమిత్ర ఆర్గనైజేషన్ నిర్వాహకులు సాయి భారత్ కుమార్ గౌడ్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లిన శివ స్వాములు...




పాదయాత్రగా బయలుదేరి వెళుతున్న శివ స్వాములు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22):కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పయిపల్లి గ్రామం నుండి శివ స్వములు శనివారం పాదయాత్రగా శ్రీశైలంకు బయలుదేరి వెళ్లారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో ఇరుముడులు కట్టుకొని శివ నామ స్మరిస్తూ బయలుదేరారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంబడి వెళ్లి పంపించారు. శివ స్వాముల తోపాటు గ్రామస్తులు కూడా శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లారు.

# ప్రతి అర్హునికి గూడు

- ఇందిరమ్మ ఇళ్లతో ప్రభుత్వ సంకల్పం
- ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి




షామిర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): ప్రతి అర్హునికి ఇంటి కలను సాకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ తెలిపారు. కేశవరం గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో ముచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 101 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. నిరాశ్రయులకు గృహసంకల్పం:ఇంటికి గూడు లేని ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యతగా తీసుకున్నారు, అని నరసింహులు యాదవ్ అన్నారు. మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ సూచనలు పాటించి ఇండ్లను నిర్మించుకోవాలని, అవసరానికి మించి ఖర్చు పెట్టి అప్పులపాలు కాకూడదని సూచించారు. నిర్మాణ పనులను వేగంగా ప్రారంభించాలనే అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీపీఓ సాంబశివరావు, హౌసింగ్ పీడీ మూర్తి, డీఈఈ భగవంత రావు,ఎంపీవో మంగ, గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌతమి, మాజీ ఎంపీటీసీ హనుమంత రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసుఫ్, మల్లేష్ యాదవ్, రామస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారికి ఇరువైపులా మొబైల్ ఫుడ్ సెంటర్ ఇతరత్రా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు : ట్రాఫిక్ ఏసిపి బాలాజీ



మొయినాబాద్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 22) హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారికి ఇరువైపులా వెళ్లి వాహనాలకు ఇబ్బంది కలిగించే విధంగా ఇష్టారాజ్యంగా మొబైల్ ఫుడ్ సెంటర్లు దుకాణాలు ఏర్పాట్లు చేయడం ద్వారా వాహనాలు రోడ్డు పక్కనే పార్కింగ్ పార్కింగ్ చేయడం ద్వారా వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్నాయని ఇకమీదట ఇలాంటి ఫుడ్ సెంటర్ దుకాణాలు రోడ్డు పక్కన ఏర్పాటు చేస్తే ప్రభుత్వపరంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ దుకాణదారులను హెచ్చరించారు శనివారం ఏసీపీ బాలాజీ మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మమ్మద్ ఖాజా మొయినుద్దీన్ తో కలిసి అజిత్ నగర్ పాత చౌరస్తా నుండి అజిత్ నగర్ చౌరస్తా హిమాయత్ నగర్ చౌరస్తా అమలాపూర్ చౌరస్తా వరకు హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై ఏర్పాటు చేసిన వివిధ రకాల దుకాణాల యజమానులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా వారు దుకాణదారులకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు వాహనదారులకు ఏ విధంగా ఇబ్బందులు కలుగుతాయో తెలిపారు రోడ్డు పక్కన పెడితే అక్కడ వచ్చే వాళ్ళు రోడ్డుపైనే పార్కింగ్ చేయడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని తద్వారా పరోక్షంగా ప్రమాదాలకు మీరే కారణం అవుతారని వారు హెచ్చరించారు కాబట్టి పార్కింగ్ ఉండేలా చూసుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించారు ప్రమాదాల మీరు కూడా సహకరించాలని సహకరించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ దుకాణాలు ఏర్పాటు చేసి చెత్తా ఎక్కడ పడితే అక్కడ రోడ్ల పక్కనే పడేస్తే చర్యలు తీసుకుంటామని ఎవరు దుకాణాలు ఏర్పాటు చేసిన పారిశుద్ధ్యత పాటించాలని ఆయన వారిని కోరారు మొయినాబాద్ మున్సిపాలిటీ కొత్తగా ఏర్పడింది కాబట్టి అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రాజేందర్ గౌడ్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





## నాసర్ పోలోలో నేషనల్ జూనియర్ క్వాలిఫైయింగ్ పోటీలు జాతీయ పోటీలకు ఎంపికైన ఐజా మీర్





శంకర్పల్లి మేజర్ న్యూస్(ఫిబ్రవరి 22) ఎక్వేస్ట్రియన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ జూనియర్ క్వాలిఫైయింగ్ పోటీలు జన్వాడలోని నాసర్ పోలోలో శనివారం రోజున ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా ఉన్న యువ రైడర్స్ పాల్గొన్నారు. పోటీలలో సిహెచ్ 1, సిహెచ్ 2, యంగ్ రైడర్స్ కేటగిరీలలో జంపింగ్ ఈవెంట్స్ నిర్వహించగా అందులో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఐజా మీర్ ఈ ఎఫ్ ఐ రైడర్ (ఐడి: 103411) తన గుర్రం డేలానో పై అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఆమె నేషనల్ లో పోటీ చేసే అర్హత సాధించింది. ఈ ఈవెంట్ ను నాసర్ పోలో సీఈవో మీర్ అహ్మద్ సమర్థవంతంగా నిర్వహించారు. పోటీలకు న్యాయ నిర్ణీతలుగా కల్నల్ దుష్యంతు బాలి, కల్నల్ ఎస్ ఎల్ రెడ్డి వ్యవహరించారు. ఈ ఈవెంట్ కు ముందు ఉదయం నేషనల్ లో డాక్టర్ రవీందర్ రెడ్డి పోటీల్లో పాల్గొన్న గుర్రాల ఆరో గ్యాన్ని పరిశీలించి, వాటి ఫిట్నెస్సు నిర్ధారించారు. ఈ పోటీలు భారతీయ ఈక్వె స్ట్రియన్ లీడర్లకు మేటి ప్రభావంతులను అందించడానికి ఓ విశిష్ట వేదికగా నిలిచాయి.

## మాడ్గుల నుండి శ్రీశైలానికి పాదయాత్రన తరలిన శివమాలధారణ భక్తులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): మాడ్గుల మండల కేంద్రం నుండి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పలువురు శివమాలధారణ భక్తులు కాలినడకన బయలుదేరి వెళ్ళారు. అంతకు ముందు మాలధారణ భక్తుల ఇరుముడుల కార్యక్ర మంలో భాగంగా స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివమాలధారణ గురుస్వామి తాట్‌కోల్ శివ ఆధ్వర్యంలో మాలధారణ భక్తులంతా శ్రీశైలం కు పాదయాత్రన బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో శివమాలధారణ భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ శత జయంతి కార్యక్రమాని వియవంతం చేయాలి




మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి22): భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తుక్కుగూడలో మార్చి 11న నిర్వహించే జిల్లా స్థాయి సెమినార్ కార్యక్రమాని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం తుక్కుగూడ పురపాలక సంఘం కేంద్రం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించబోయే సెమినార్ కు ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ హర గోపాల్, పాశం యాదగిరి హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్‌లో వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు పానగంటి పర్వతాలు మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి బి దత్తు నాయక్, సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ,కందుకూరు మండల కార్యదర్శి కే రాజు, ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేంద్ర గౌడ్, బ్రహ్మచారి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులారా భద్రం..!

- ఆదమరిస్తే చాలు ద్విచక్ర వాహనాలను తస్కరిస్తున్న దొంగలు
- బీజేఎంసీలో రెచ్చిపోతున్న దొంగలు
- రోడ్లపై ద్విచక్ర వాహనాలు నిలిపిన నిమిషాల్లోనే త స్కరిస్తున్న వైనం
- ప్రతి రోజు ఏదో ఓ చోట ఎత్తుకెళ్తున్నట్లు సమాచారం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ద్విచక్ర వాహన దారులు చేతివాటం చూపుతున్నారు. కార్పోరేషన్ పరిధిలో ప్రతి రోజు ఏదో ఓ చోట ద్విచక్ర వాహనాలను ఎత్తుకె ళ్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం పూర్ణచందర్‌రావు అనే యువకుడు కార్పోరేషన్ పరిధిలోని ఆర్మీ పాఠశాల పరిధిలో ప్రమాదం జరిగిందని రోడ్డు పక్కన హోండా షైన్ ఎస్పీ (టీజీ 07ఎఫ్4844) ఆపి గాయాలపాలైన వ్యక్తిని చూసి వచ్చే సరికి వాహనాన్ని తస్కరించారు. దీంతో నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరో వ్యక్తి గత వారం రోజుల క్రితం ఇదే రహదారిలో ఉన్న ఉడిపి హోటల్‌వద్ద టిఫిన్ చేయడానికి వాహనాన్ని నిలిపి హోటల్ లోపలికి వెళ్లి వచ్చే సరికి యాక్టివా వాహనాన్ని తస్కరించారు. ఇలా ఏదో ఓ చోట వాహనాలు నిలిపారంటే చాలు దొంగలు రెచ్చిపోతున్నారని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులు చోరీల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా ప్రధాన కూడళ్లల్లో సీసీ కెమెరాలు మరిన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బీజేఎంసీలో దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలి...

బీజేఎంసీలో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారులు నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన కూడళ్లు వద్ద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి నివారించాలన్నారు. దీంతో ఎక్కడ ఎలాంటి చోరీ జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురైన బాధితుడికి డిసిసి అధికార ప్రతినిధి ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బోసు9 రాఘవేందర్ ఇటీవలే విద్యుత్‌షాక్‌కు గురై చికిత్స అనంతరం విశ్రాంతి పొందుతున్నాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న డిసిసి అధికార ప్రతినిధి, కడ్తాల్ మాజీ ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడిని పరామర్శించి మెరుగైన చికిత్స నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయాన వెంట మాజీ ఎంపిటిసి చేగూరి వె ంకటేష్, కాంగ్రెస్ నాయకులు మాలె మల్లేష్‌గౌడ్, సత్యంయాదవ్, యాదయ్య, బోసు రవి తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై శ్రీకాంత్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) ) : కక్షిదారులు రాజీ ద్వార తమ కేసులను పరిష్కరించుకోవాలని తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వచ్చే నెల 8వ తారీకున జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి శనివారం నిర్వహించిన పోలీస్ కోఆర్డినేషన్ సమావేశంలో కక్షిదారులు రాజీద్వార తమ కేసులను పరిష్కరించుకోవాలని రాజీమార్గమే రాజ మార్గమని ఆమనగల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి స్వరూప కాటం తెలిపారని తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. బాధితులు పెద్ద సంఖ్యలో లోక్ అదాలత్‌కు హాజరై సమస్యలను రాజీమార్గంలో పరిష్కరించుకొని పోలీస్ కేసుల నుండి విముక్తి పొందాలని తెలిపారు. కక్షిదారులు రాజీకొరకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో బి. కార్తీక్ ఏపీపీ ఆమనగల్, బి.ప్రమోద్ కుమార్ సీఐ ఆమనగల్, బి. వెంకటేష్ ఎస్ఐ ఆమనగల్, ఎస్.శివప్రసాద్ సిఐ కడ్తాల్, టి. వేణుగోపాల్ సిఐ మాడుగుల్, ఏ శ్రీకాంత్ ఎస్ఐ తలకొండపల్లి, బధ్యానాయక్ ఎక్సైజ్ సీఐ అమంగల్, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## శివగంగ బ్రహ్మోత్సవాలకు సబితాఇంద్రాడ్డికి ఆహ్వానం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22): శివగంగ రాజారాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని శనివారం వారి నివాసంలో బీఆర్ఎస్ నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనందం, మునగాపాటి నవీన్, సుధీర్ గౌడ్, బాలయ్య, శ్రీనివాస్, ప్రభాకర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే దేనినైనా సాధించగలరు...

● వికాస్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు,ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ ● ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీనివాస్.



విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమం.

వికారాబాద్,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22)ః ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే దేనినైనా సాధించగలరని వికాస్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ అన్నారు. శనివారం నాడు స్థానిక క్లబ్ హాల్ ఆవరణలో వికాస్ జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థులకు, జూనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు(ఫేర్‌వెల్) కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇంటర్మీడియట్ దశలోనే విద్యార్థి భవిష్యత్తు నిర్ధారించబడుతుందని,ఈ దశలో పెడత్రోవ పట్టకుండా తల్లిదండ్రులు, అధ్యాపకులు, పెద్దలు చెప్పిన మాటలు వినా లని,సన్మార్గంలో వెళ్లాలని ఉద్బోధించారు. జయాపజయాలను సమానంగా స్వీకరించాలని, అపజయాలకు కుంగి పోకుండా, వాటిని సవాలుగా తీసుకొని జయం కోసం కృషి చేయాలని అన్నారు. పరీక్షలు దగ్గరలో ఉన్నందున కాలం వృధా చేయకుండా చదువుకొని, మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు.

మీరు ఏమి కావాలనుకుంటే అది కాగలరని,దానిని బట్టి మీ కృషి,ప్రయత్నం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులచే నిర్వహింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి.

# సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత లేకుంటే బిల్లులు కట్ చేస్తాం...

● పంచాయతి రాజ్ ఏఈ వినోద్‌కుమార్



పెద్దేముల్ మండల ఆత్కూర్ గ్రామంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఏఈ వినోద్‌కుమార్.



వేసిన సీసీ రోడ్డు.

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22):యన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత లేకుండా బిల్లులు కట్ చేయడం జరుగుతుందని పెద్దేముల్ పంచాయతి రాజ్ ఏఈ వినోద్‌కుమార్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల ఆత్కూర్ గ్రామంలో రూ.4లక్షల యన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్లు పనులను పరిశిలించారు. ప్రభుత్వం పెద్దేముల్ మండలానికి యన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.2కోట్ల 95లక్షల నిధులు మంజురు చేసింది.అట్టి పనులను త్వరలో పూర్తి చేయిస్తామని తెలియచేశారు.

ప్రస్తుతం మండలంలోని కొండాపూర్‌లో రూ.5 లక్షలతో,కందనెల్లిలో రూ.6లక్షలతో, బండపల్లిలో రూ.4 లక్షలతో,నెల్లిగడ్డతండాల్లో రూ.2లక్షలతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని ఏఈ తెలియచేశారు. మిగిత గ్రామాలల్లో త్వరల్లో ప్రారంభం అయ్యేల చర్యలు తీసుకుంటామన్నారు. చేపడుతున్న సీసీ రోడ్డు పనులు నాణ్యత తప్పకుండా ఉండాలన్నారు.పనుల్లో నాణ్యత లేదని ఎవరైన పిర్యాదు చేసిన, నాసిరకంగా పనులు ఉన్నాయని తెలసిన బిల్లులు కట్ చేయడం జరుగుతుందన్నారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి...

● స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ అర్చన రెడ్డి ● సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 6వ వార్షికోత్సవం గ్రాడ్యుయేషన్ డే



జ్యోతి ప్రజ్వాళన చేస్తున్న దృశ్యం.



మేడిపల్లి, మేజర్ న్యాస్(ఫిబ్రవరి 22)ఃవిద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే అనేది పిల్లల విద్యా ప్రమాణంలో ఒక కీలకమైన మైలురాయిని సూచిస్తుందని సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు.శనివారం సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 6వ వార్షికోత్సవం సందర్భంగా పిల్లల గ్రాడ్యుయేషన్ డేను యాజమాన్యం స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను, పిల్లలను ఉద్దేశించి చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుక అనేది ఒక వేడుక, పిల్లలు నేర్చుకొని బాధ్యతను స్వీకరించే సామర్థ్యాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు.గత సంవత్సరంలో పిల్లలు ఏమి నేర్చుకున్నారో వ్యక్తపరిచే కార్యక్రమం అని చిన్ననాటి నుండే స్టేజిపై మాట్లాడే అలవాటును అలవర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అర్చన రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ కవిత రెడ్డి,టీచర్లు లావణ్య,రజిని,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బీసీ ‘డీ’ నుంచి ‘ఏ’ లోకి మార్చాలి

ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య

కొడంగల్, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్): ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య అన్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో సిబ్బంది సుదర్శన్‌కు వినతి పత్రం అందించారు. ఎన్నికల సమయంలో ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏలోకి మార్చుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. అదే విధంగా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ముదిరాజ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తలారి శేఖర్, రాజు, సాయప్ప, అరుణ, అమృతమ్మ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



కడా కార్యాలయంలో వినతి పత్రం అందిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

## శామిర్ పేట శ్రీ కట్ట మైసమ్మ ఆలయ చైర్మన్‌గా మ్యాకల మహేందర్ యాదవ్

● నూతన కమిటీ ఏర్పాటుపై భక్తుల్లో ఆసక్తి




శామిర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః శామిర్ పేట శ్రీ కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా మ్యాకల మహేందర్ యాదవ్ కమిటీ ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. వల్లపు ఎల్లం, ఇర్రి వెంకట్ రెడ్డి వైస్ ఛైర్మన్‌లుగా బాధ్యతలు స్వీకరించగా, బోయిని రాజు కోశాధికారిగా, బత్తిని రాంచందర్ గౌడ్ జనరల్ సెక్రటరీగా నియమితుల య్యారు. కమిటీ సభ్యులుగా దొంతరబోయిన మహేష్, నీరుడి మధు, వాలస మరి శేఖర్, బట్టు మచేందర్, మాదాసు శ్రీకాంత్, పడకంటి వెంకటేష్ చారి, కుమ్మరి వెంకటేష్, బాలేకర్ సాయి, గజ్వెల్లి శ్రీరాములు, బొనుగుల పరమేష్, సోగడి చిన్న రమేష్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ ఆల య అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, భక్తుల సౌకర్యాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తామని ప్రకటించింది. ప్రత్యేక కార్యక్రమాలు, సేవలు, ఆలయ విస్తరణపై త్వరలో ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపింది.

## బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి...

● కేజిబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్



బహుమతులు ప్రధానం చేస్తున్న దేవి కిషన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః
బాలల హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కేజిబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజిబివిలో మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో బాలల హక్కులపైన చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దేవి కిషన్ మాట్లాడుతూ...బాలల హక్కులపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

● వికారాబాద్ కోఆర్డినేటర్ వడ్ల నందు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22)ః
గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి అనే సిద్ధాంతం తోనే ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో చేవెళ్ల పార్లమెంట్ లో ఉన్న నియోజకవర్గానికి నాలుగు కోట్ల 50 లక్షల నిధులు ఇవ్వడం జరిగిందన్నాదని బీజేపి పార్టీ వికారాబాద్ కోఆర్డినేటర్, దిశా కమిటి మెంబర్ వడ్ల నందు తెలిపారు. శనివారం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో కేంద్ర నిధుల నుంచి మొట్టమొదటిసారిగా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట్ మండల పరిధిలోనిమొరంగ పల్లి గ్రామం నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులు కోఆర్డినేటర్ వడ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డితో కలసి సిసి రోడ్డు ప్రారంభించారు, రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే అభివృద్ధినిధులన్నీ కేంద్ర ప్రభుత్వానిదే అని కొనియాడారు, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో భారీ మెజార్టీతో బిజెపి పార్టీ గెలవడం ఖాయం అన్నారు, గ్రామాల్లో మౌలిక వసతులు సీసీ రోడ్లు డ్రైనేజీ ఏర్పాటుచేసి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో మోమిన్పేట్ మండలబీజేపీ పార్టీ మాజీ అధ్యక్షులు భుజంగ రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, బీజేవైఎం ఆర్‌టిఐ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ హర్షవర్ధన్ రెడ్డి, మహేందర్, నాగరాజ్, మోహన్, లక్ష్మయ్య, రాజు, మాణే య్య నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు "భూకైలాస్" ముస్తాబు...

- 24 నుంచి 28వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్న భూకైలాస్ వ్యవస్థాపకులు వాసు పవర్ నాయక్



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22):వికారాబాద్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగం దేవాలయం తాండూరు మండలం అంతారం తండాలో అద్భుతంగా తీర్చిదిద్దిన భూ కైలాస్ దేవాలయం స్వర్గ ధామంగా విరజిల్లుతుంది. ఈనెల 24వ తేదీన జరిగే మహాశివరాత్రికి ఇక్కడ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జర గుతుందని భూకైలాస్ వ్యవస్థాపకులు వాసుపవార్ నాయక్, శంకర్ పవర్ నాయక్ తెలిపారు. ప్రస్తుతం గత నెల రోజులుగా దేవాలయ ప్రాంగణంలో వాసుపవార్ నాయక్ అక్కడే ఉంటూ నూతనంగా 18శక్తిపీఠాలు, నవగ్రహాల ప్రతిష్టాపన, శనైశ్చర, రేణుకా ఎల్లమ్మ విగ్రహాలు, కోనేరులో బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శివరాత్రిని





పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 24న గణపతిపూజ, 25న గౌరిపూజ, గంగపూజ, యాగశాల ప్రవేశం, మంటపారాధన, ధ్వజారోహణం, అగ్నిప్రజ్వలన, గణపతిహోమం, 26న ఉదయం ద్వాదశ జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, భవానీమాత ఆలయంలో కుంకుమార్చన, రుద్రహోమం, పల్లకివాసే, బోనాల,అగ్నిగుండం, అభిషేకం, 27న దేవాలయ ప్రాంగణంలో దేవతామూర్తులతో పల్లకిసేవా, శివపార్వతుల కల్యాణం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాదాల పంపిణీ, ముగింపు కార్యక్రమాల్లో భాగంగా



అమ్మవారికి నైవేద్యాలు, తీర్థ ప్రసాదాలతో అన్నదాన కార్యక్రమం నర్వహించన్నుట్లు ఆలయ వ్యవస్థాపకులు వాసుపవార్ నాయక్ తెలిపారు.

## పోలీస్ పరిపాలనలోని నైపుణ్యాలను మెరుగుపరచుకునేలా

# శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి
- డిపిఓ ఆఫీస్‌లో ట్రైనీ జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ




మాట్లాడుతున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22):పోలీస్ పరిపాలనలోని నైపుణ్యాలను మెరుగుపరచుకునేలా శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-4 ఫలితాల ద్వారా పోలీస్ శాఖలో నేరుగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్లకు ఆర్‌బివిఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమి, హైదరాబాద్‌లో 6 వారాల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా శనివారం 71 మంది ట్రైనీ జూనియర్ అసిస్టెంట్ అధికారులు వికారాబాద్ డిపిఓను సందర్శించి,డిపిఓలోని ఏ సెక్షన్, పే సెక్షన్, బడ్జెట్ సెక్షన్, ప్రజా వినతుల పరిష్కార విధానాలు మరియు వివిధ విభాగాల మధ్య సమన్వయం మొదలైన అంశాలపై అధికారులతో శిక్షణ పొందారు.బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్‌కు వచ్చిన జూనియర్ అసిస్టెంట్ అధికారులతో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పోలీస్ శాఖలో



శిక్షణ పొందుతున్న ట్రైనీ జూనియర్ అసిస్టెంట్లు.

పరిపాలనా విభాగం కీలకమైనదని అన్నారు.మీరు సాంకేతిక పరిజ్ఞానం, నూతన విధానాలను అవలంబించి, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖలో సేవలు అందించేందుకు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమర్థత ఎంతో ముఖ్యమన్నారు.

పోలీస్ సిబ్బందికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా, సత్వర సేవలు అందించేందుకు కృషి చేయాలి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రశాంతమైన వాతావరణంలో పనిచేసే విధంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, ట్రైనీలు తమకు కలిగిన సందేహాలను అధికారులతో చర్చించి, పోలీస్ పరిపాలనలోని నైపుణ్యాలను మెరుగుపరచుకు నేలా శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీటి.వి. హనుమంత్ రావు, ఆర్‌బివిఆర్‌ఆర్ డీఎస్పీ భాస్కర్, వికారాబాద్ ఏఆర్ వీరేష్, బి సెక్షన్ సూపరింటెండెంట్ మోహ నప్ప, పే సెక్షన్ సూపరింటెండెంట్ మిర్జా జావిద్ బేగ్,ఆర్ఐ డేవిడ్ విజయ్, ఆర్ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోఆర్డీనేటర్‌గా తిరుపతయ్య

- నియామకపత్రం అందించిన కేఎల్ఆర్

బాలాపూర్, మేజర్‌న్యూస్ ( పిబ్రవరి 22): మీర్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని నాయిబ్రహ్మణ సంఘం అధ్యక్షులు నామోజీ తిరుపతయ్యను 29 వ డివిజన్ ఇందిరమ్మ ఇండ్ల కోఆర్డీనేటర్‌గా నియమించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ కేఎల్ఆర్ నియామకపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ... ఇందిరమ్మ హౌజ్ కోఆరాడనేటర్ గా నాపై నమ్మకంతో బాధ్యత అప్పచెప్పిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి లబ్దిదారుని అందే విధంగా తనవంతు కృషి చేస్తాని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న తిరుపతయ్య

# బీజేఎంసీని సందర్శించిన బీహార్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ బృందం



మహిళ సంఘాల హ్యాండ్ మేడ్ వస్తువులను సందర్శిస్తున్న బీహార్ బృందం

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి చొరవ చూపడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర వెల్లడించారు. శనివారం కార్పోరేషన్‌ను బీహార్ రూరల్ లైవ్‌లీ హుడ్ మిషన్ సంస్థ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ సంజయ్ మిశ్రా బృందం సందర్శించింది. అందులో భాగంగా పలు అంశాలపై వారు కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్రను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు రంగారెడ్డి జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ బీ.మల్లీశ్వరి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బీజేఎంసీ మహిళా సంఘాల విధివిధానాలను వివరించారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయం ఉపాధిలో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ఇంట్లో తయారు చేసిన వివిధ తినుబండారాలు, హ్యాండ్ మేడ్ వస్తువులు, పరికరాలు, వాటి నిర్మాణ ప్రక్రియను బృందానికి కమిషనర్ వివరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నూతన సంఘాల ఏర్పాటు, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళా సాధికారత, స్వయం ఉపాధితో ఆర్థిక బలోపేతం వంటి విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మిషన్ కో ఆర్డినేటర్ల ప్రసన్న, పద్మ, రేష్మి, టీఎంసీలు శ్రీలత, ఏడీఎంసీలు ఉమేష్, అశోక్, ఆర్పీలు, స్వయం సహాయ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22): తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన వ్యక్తి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూహైదరాబద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు.మాజీ కౌన్సిలర్ సప్పిడి లావణ్యరాజు ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆశయించగా ప్రభుత్వం ద్వారా వైద్యఖర్చులు మంజూరు చేయించారు.శనివారం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జె లక్ష్మయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్లు బాదావత్ రవినాయక్, రెడ్డిగళ్ల సుమన్, యూత్ అధ్యక్షులు సామేల్ రాజు, నాయకులు అంబయ్యయాదవ్, నర్సింహ్మారెడ్డి, వెంకటరాజీరెడ్డి, బూచ్చిరెడ్డి, సురేష్, శ్రీనివాస్, శ్రీలత, నర్సింగ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రప్ప స్వామి వారిని దర్శించుకున్న స్పీకర్ కుటుంబ సభ్యులు

- తీర్థ ప్రసాదాలు అందజేసిన పూజారులు



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 22)ః తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుటుంబ సభ్యులు శనివారం నాడు తాండూరు పట్టణంలోని భద్రప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. భద్రప్ప దేవాలయం కు చేరుకోని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో స్పీకర్ అక్క శోభ, చెల్లెలు వీణ ప్రియా, వాళ్ళ బావ రాధకృష్ణ, తో పాటు బీజేపీ పార్టీ నేత సుదర్శన్ గౌడ్, ఉన్నారు.

# పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం చూద్దాం రండి..!

● శ్రీరామలింగేశ్వర స్వామి ఆవరణంలో ఏర్పాట్లు



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః మండలం పరిధిలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్న జుంటుపల్లి చివరలో దట్టమైన అడవి ప్రాంతంలో త్రేతాయుగంలో స్వయంభుగా శ్రీ సీతా సమేత రామచంద్రులవారి దివ్య కర కమలముల చేత ప్రతిష్టించి స్వామి వారు పూజించిన స్వయంభు బ్రహ్మసూత్రం కలిగి ఉన్న మహా శివలింగం మహాశివరాత్రి మహోత్సవం, వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామ గిరి క్రింద కోనేరు పక్కన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి రుద్రాభిషేకం 26వ తేది ఉదయం 6 గంటలకు,మహా రుద్ర హోమం ఉదయం 8:30 గంటలకు శివ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం ఉదయం 11:30 గంటలకు అనంతరం మధ్యాహ్నం అన్నదానం కలదు,26వ తేదిన మహా శివరాత్రి సందర్భంగా దేవాలయంలో శివపార్వతి పరమేశ్వర కళ్యాణంలో పాల్గొనే దంపతులు రూ1016, రుద్రాభిషేకంలో పాల్గొనే దంపతులు రూ 511,మహా రుద్ర హోమంలో పాల్గొని దంపతులు రూ 511/- చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవం కన్నులారా చూసేందుకు రావాలని దేవాదాయ శాఖ,దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు ఆహ్వానిస్తున్నారు. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవంకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. దేవాలయంలో స్వామిని అభిషేకం చేసే అవకాశం భక్తులకు కల్పిస్తున్నట్లు, అభిషేకం చేయాలనుకునే వారు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. భక్తులకు దర్శనం, పంచామృ తాభిషేకాలకు భాగ్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుని కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో రాజేందర్ రెడ్డి,ఆలయ చైర్మన్ శ్యాంసుందర్ రావు, డాక్టర్ రవీందర్ రావు, రాఘవేందర్ రావు,అడ్వకేట్ పార్థసారథి రావు,హన్మంత్ రావు, నాగేశ్వర్ రావు తదితరులు తెలిపారు.

# వేలాది మందికి అన్నదానం చేసిన శంకర్ యాదవ్

● శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో కొనసాగిన అన్నదానం

● అన్నదానం మహా గొప్ప దానంః శంకర్ యాదవ్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 22)ః వికారాబాద్ జిల్లా తాండూరు కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మరియు సాయి పుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత ఐన శంకర్ యాదవ్ మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం లో నాలుగు రోజుల పాటు అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ నెల 19వ తేదీన ప్రారంభం చేసి నాలుగోవ రోజైన శనివారం వరకు కార్యక్రమం ను సాగించారు ప్రతి రోజు ఎనిమిది వేల నుండి పది వేల వరకు శివ స్వాములకు ఇతరులకు అన్నదానం చేశారు. చివరి రోజైన శనివారం నాడు పెద్ద సంఖ్యలో అన్నదానం లో పలువురు పాల్గొన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా శంకర్ యాదవ్ ధూమ్ ధామ్ గా అన్నదానం కార్యక్రమంను చేపట్టారు. రెండు రోజుల క్రితం శంకర్ యాదవ్ చేస్తున్న అన్నదానం కార్యక్రమం గురించి శ్రీశైలం ఎమ్మెల్యే రాజా శేఖర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ... శ్రీశైలం లో ఎనిమిది ఏళ్ల నుండి అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముమ్మందు కూడా ఈ అన్నదానం కార్యక్రమం ను కొనసాగిస్తా అని పేర్కొన్నారు తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు చెప్పారు. ఈ కార్యక్రమం లో యాదవ్ మిత్రులైన సీనియర్ జర్నలిస్ట్ వేణు గోపాల్ రెడ్డి, రాజ్ కుమార్, ప్రభాకర్ గౌడ్, నర్సిములు, మల్లప్ప, ఉదయ్ భాస్కర్ రెడ్డి, రాములు యాదవ్, ప్రవీణ్ గౌడ్, తదితరులు ఉన్నారు.


అన్నదానం చేస్తున్న యాదవ్

# విలీన గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

● కమిషనర్ వెంకట గోపాల్


సమస్యలపై స్థానిక నాయకులను అడిగి వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః తూముకుంట మున్సిపాలిటీలో విలీనమైన శామీర్‌పేట, బొమ్మరాసిపేట్, బాబాగూడ గ్రామాల్లో కమిషనర్ జి. వెంకట గోపాల్ శనివారం ఉదయం పర్యటించారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు, శానిటేషన్, ఇంజినీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రానున్న వేసవికాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, అలాగే మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పవర్ బోర్ల పనితీరును పరిశీలించి అవసరమైతే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఏదైనా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు ప్రత్యేక కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈ సునీత, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మహేందర్ యాదవ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ గౌడ్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.


స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పర్యటిస్తున్న కమిషనర్ వెంకట గోపాల్

# జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థుల విహార యాత్ర




బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 22 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు శనివారం విహార యాత్రకు తీసుకెళ్లారు. హైదరాబాద్‌లోని గోల్కొండ తదితర ప్రదేశాలను విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి దశలో గడిపిన మధుర క్షణాలు గుర్తుండిపోతాయని, అందుకే విద్యార్థులను విహార యాత్రకు తీసుకెళ్లినట్లు తెలిపారు. విహార యాత్రలు విద్య, ఉపాధి, చైతన్యాన్ని కలిగించడంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విహార యాత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

## పాంబండ దేవాలయంలో తలనీలాల పొగుకు నిర్వహించిన వేలం పాట...


పాంబండ దేవాలయంలో తలనీలాల పొగుకు నిర్వహిస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః
కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శివారులో కొలువైన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం తలనీలాలు పొగు చేసుకునేందుకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఖమ్మంకు చెందిన సజ్జ శ్రీను రూ. 2.85 లక్షలకు దక్కించుకున్నారు. ఒక సంవత్సరం మార్చి ఒకటి నుండి 2026 ఫిబ్రవరి 28 తలనీలాలు పోగు చేసుకోనే వీలుంటుంది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, ఏఓ బాలనర్సయ్య, అనంతగిరి దేవాల య ఏఓ నరేందర్, అర్చకులు దశరథం, పాండు శర్మ, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన



కొడంగల్, ఫిబ్రవరి 22 (మేజర్‌న్యూస్): కొడంగల్ పట్టణ శివారులోని మహత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 6 నుంచి 9వ తరగతుల విద్యార్థులకు శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి మొహ్మద్ రఫీ బాలల హక్కులు, చట్టాల గురించి వివరించారు. విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన కృష్ణ, వరుణ్, అకాశ్‌లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగేశ్, యం. కాశప్ప, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో భక్తి గీతం పోస్టర్ ఆవిష్కరణ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః
మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మండలం, ఉద్దెమర్రిలోని అక్కన్న మాదన్న దేవాలయంలో భక్తి గీతం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా పల్లి ఆర్ట్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రసారం కానున్న భక్తి గీతానికి సంబంధించిన పోస్టర్‌ను ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ... ప్రజలు దైవాన్ని నమ్మినప్పుడే దైవం మనందరిని రక్షిస్తుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆపై భక్తి గీతం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లి ఆర్ట్స్ ఎండి, ప్రొడ్యూసర్ సుజాత రెడ్డి, డైరెక్టర్ శ్రీ రాఘవ రెడ్డి, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు బొద్దుల వెంకటగిరి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల నర్సింలు, జాహింగిరి, తుమ్మ సత్యనారాయణ, జనార్దన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కేంద్ర బృందం సభ్యుడు







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా– శంకర్ కొండ తండా గ్రామాల మధ్య ప్రధాన రహదారి కత్వ వాగుపై పీఎంజిఎస్ వై నిధులు 3.10 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులను కేంద్ర సి ఆర్ ఎం టీమ్ సభ్యుడు, ఒరిస్సా రాష్ట్ర విశ్రాంత పిడబ్ల్యుడి ఈఎంసి డాక్టర్ ఎన్ సి పాల్ శనివారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బ్రిడ్జి నిర్మాణం పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండు గ్రామాల మధ్య నిర్మించిన బీటీ రోడ్డును, ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పనులను నాణ్యతగా సకాలంలో పూర్తిచేసి వర్షాకాలంలో గిరిజనులు రాకపోకలకు ఎదుర్కొంటున్న సమస్యను నివారించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమ మాధురి, ఎంపీ ఓ వినోద, డిప్యూటీ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ అభిషేక్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లప్ప గుట్టపై సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్ట కోసం ప్రత్యేక పూజలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : మండల పరిదిలోని చెన్నారం గ్రామపంచాయతీ సమీపంలోని మల్లప్ప గుట్టపై వెలసిన భ్రమరాంబ సమేతా మల్లీకార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు ఏడు రోజులపాటు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు కల్లు వసంత పెంటారెడ్డి, సులోచన దామోదర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా చెన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని మల్లప్ప గుట్టపై శ్రీ సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవముకు సంబంధించి ప్రత్యేక పూజలు శనివారం ప్రారంభమయ్యాయి. మల్లికార్జున దేవాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి 23 వరకు శ్రీ సాక్షి గణపతి విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లప్ప గుట్టకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, పూజారి గోపాల్ శర్మ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఉప్పల వెంకటేష్ పరామర్శ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : మండల పరిదిలోని పడకల్ గ్రామానికి చెందిన చౌటి ప్రవీణ్ కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. ప్రవీణ్ మృతి విషయం బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, స్థానిక జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతుని దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తక్షణ సాయంగా 3వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు, తాజా మాజీ వార్డు సభ్యులు అనిత ఎల్లయ్య, చౌటి విజయకుమార్, బండగల్ల చందు, చౌటి రవి కుమార్, పెంటయ్య, శివగళ్ల రవి, సతీష్, మహేష్, నరేష్ , రమేష్, మల్లేష్ , శ్రీశైలం, రాజు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని గాలి గూడ గ్రామములో శని వరంనాడు ద్వాదశ జోతిర్మ్ డి కార్యక్రమమ%జ% వేబావంగ జోతిర్లింగా మహా పడి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురుస్వామి భూపాల చారి మాట్లాడు తు ప్రతి ఒక్కరూ యోగ ధ్యానము ఆధ్యాత్మిక బగన్నమా ము పా రయనం చేయడము వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది అని గురుస్వామి భూపాలచరి అన్నారు ఈ కార్యక్రమంలో శివస్వములు గ్రామస్థులు మహి లలు తది తరులు పాల్గొన్నారు. జిలేడ్ చౌదర్ గూడ, మేజర్ న్యూస్.(పిబ్రవరి 22):



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : మండల పరిదిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన శరణయ్య, శివాజీల మాతృమూర్తి జంగమ్మ బాయి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతి చెందింది. జంగమ్మ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి శనివారం ఖానాపూర్ గ్రామానికి చేరుకొని జంగమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వెంకట రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అజీమ్, ఆరీఫ్, యాదయ్యగౌడ్, శంకర్‌నాయక్, మండల ముఖ్య నాయకులు, తదితలు పాల్గొన్నారు.

# ఐక్యత ఫాండషన్ సహకారంతో మహిళా జాబ్ మేళా

## ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైన చుక్కాపూర్ ఎడవల్లి గ్రామాలకు చెందిన 23మంది మహిళలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : మండల పరిదిలోని చుక్కాపూర్, ఎడవెల్లి గ్రామాలకు చెందిన మహిళలు ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరు కావడం జరిగింది. ఈ ఇంటర్వ్యూస్ ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియలో మొత్తం 23మంది మహిళలు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని, వీరు రెండు రోజుల్లో ఉద్యోగంలో చేరి విధులకు హాజరవుతారని ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఉద్యోగాలకు ఎంపికైన మహిళలు మాట్లాడుతూ నియోజకవర్గంలోని మహిళలకు మంచి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ, వారి కుటుంబాలకు భరోసానిస్తున్న టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుక్కపూర్ గ్రామం ప్రజాప్రతినిధులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,(ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా అభివృద్ధికి ఎంతో కృషిచేసిన గొప్ప వ్యక్తి స్వతంత్ర సమరయోధులు భారతరత్న శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ , మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్, మాజీ ఎంపీటీసీ రాములు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓంకారం గుప్తా, డేవిడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, నాయకులు శేఖర్, బోళ్ళ యాదగిరి, గణేష్, జూలపల్లి శీను, పెరుమండ్ల సురేష్ , మల్లేష్, సురేష్, తిరుపత్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.